# అభయ

భాష్య హేమాదేవి

నాకు చిన్నతనం నించి రైలు ప్రయాణం అంటే, తగని పిచ్చి అందుకే, పిన్ని దగ్గర్నించి నన్ను ఉన్నపళంగా సాధ్యం ఐనంత తొందరగా రమ్మని ఉత్తరం వచ్చినా, నాన్న 'ప్లేన్‌లో వెళ్లమ్మా' అని చెప్పినా, బెంగ్లూర్ నుంచి హైద్రాబాద్‌కు రైల్లోనే ప్రయాణం పెట్టుకున్నాను.

తెల్లవారటం ఆలస్యం, నాంపల్లిలో దిగుతాను. స్టేషనుకు బాబాయ్, పిన్నితోపాటు పూర్ణ గూడా వస్తుంది. దానికి నేను దగ్గర లేకపోతే తోచి చావదు.

కొన్ని నెలల తేడాలో పూర్ణది నాది ఒక్కటే వయస్సు. అది నేను కలిసి చదువుకున్నాం. నాన్నది ట్రాన్స్‌ఫరబుల్ జాబ్, పైగా ట్రాన్స్‌ఫర్లు అధికంగా ఉండేవి. అందుకని నన్ను పిన్ని వాళ్లింట్లో ఉంచి చదివించారు. చాలా రోజులు. పూర్ణకు నాకు మధ్య స్నేహం ఎక్కువ. అది నన్ను 'అన్నయ్య' అని పిలుస్తుంది.

అన్నట్లు పిన్నినన్ను ఇంత అర్జంటుగా రమ్మని ట్రంకాల్ ఎందుకు చేసింది! పూర్ణకు సంబంధాలు చూస్తున్నారు. ఏదైనా సంబంధం కుదిరేట్టుందో ఏమో! లేక కొంపదీసి నాకోసం ఏదైనా సంబంధం....

అదే ఐతే అమ్మవాళ్లని వదలి నేనుండలేను. అతనే మా ఇంటికి వచ్చినాతో ఉంటే తప్ప, పెళ్లివద్దు, పెటాకులు వద్దు.

ఉన్నట్లుండి ఏదో చప్పుడైంది. అప్పుడు గుర్తుకు వచ్చింది. నేను ట్రెయిన్ టాయిలెట్‌లో బేసిన్ దగ్గరి అద్దంలో ముఖం కడుక్కుంటూ ఇవన్నీ యోచిస్తున్నానని, తొందరగా ముఖం కడుక్కుని టవల్‌తో అద్దుకుంటూ బైటకు వచ్చేసరికి ఎవరో అతను...

"క్షమించాలి, నేను చాలా సేపు చూశాను. మీరు రాలేదు" అన్నాడు అసహనంగా, నేను 'సారీ' చెప్పబోయేలోగానే అతను, నా పక్కనించే టాయిలెట్‌లోకి వెళ్లిపోయాడు.

నేనొచ్చి నా సీట్‌లో కూచున్నాను. ఇందాకటి ప్రయాణీకులు భార్యా భర్త, ఇద్దరు పాపలు— ఏదో స్టేషన్‌లో దిగిపోయినట్టున్నారు. కంపార్ట్‌మెంట్ ఖాళీగా ఉంది.

ఈ ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంటే ఇంత. ఉన్నట్టుండి ఒంటరి వాళ్ళం ఐపోతాం... ఐనా ఒంటరిగా హాయిగా ఉంటుంది... కిటికీ ప్రక్కన కూచుని ఓవైపు సంధ్యా ప్రకృతిని చూస్తూ, ఇంకోవైపు జడల్లుకుని, పౌడర్ రాశుకుని, కుంకుమ, సన్నగా లిప్‌స్టిక్ పెట్టుకున్నాను.

అబ్బ! సంధ్యలో ప్రకృతి అద్భుతమైన సౌందర్యంగా కనిపిస్తుంది. పచ్చ పచ్చని వృక్షాలు— చిన్న చిన్న కొండలు, మధ్య మధ్య నది పాయలు... కాలువలు— ఎగురుతున్న పక్షులు, వాటి స్వేచ్ఛ... చూస్తున్నకొద్దీ ఎన్నో ఇలాగే కనిపిస్తూ, ఊవ్విళ్ళూరిస్తున్నాయి... ఎంతసేపు అలా కిటికీలో నుంచి బైటకు చూస్తూ ఉన్నానో! చిరు చీకట్లలో మెల్లమెల్లగా బైట దృశ్యాలు మాయమై పోసాగాయి. బైటి దృశ్యాలు కనిపించటం ఆగిపోగానే, కంపార్ట్‌మెంట్‌లోకి చూచాను.

ఎదురుగుండా సీట్‌లో ఇందాకటతను— తనలో తాను పాడుకుంటున్నాడు. ఐతే నాకుకూడా వినిపిస్తోంది. 'ప్రేమ్ గీత్' సినిమాలో జగ్‌దీప్‌సింగ్ పాడిన పాట. నిజం చెప్పాలంటే బాగానే పాడుతున్నాడతను. పోతే జగ్‌దీప్‌సింగ్ పాడిన ఈ పాట విన్న ప్రతిసారి నాకు ఎందుకో కళ్ళలోకి నీళ్ళు వచ్చి నిలుస్తాయి.

అతను పాడటం ఐపోగానే—

"బాగా పాడారండి" అన్నాను. అతని పాటలోని ఆనందాన్ని అనుభవించాక, అలా చెప్పటం కనీస కర్తవ్యం అని.

"ఔను. నేనీపాట బాగానే పాడతాను" అన్నాడు. నాకు బాగా నవ్వొచ్చింది. ఐనా చిన్నగానవ్వి ఊరుకున్నాను.

"మీ బ్యాగ్‌లో 'రీడర్స్‌డైజెస్ట్' కనిపిస్తోంది, మిమ్మల్ని అడిగి తీసుకుందాం అనుకుంటే మీరీ లోకంలో లేరు."

నేను నవ్వి— "పిలిస్తే పలికే దాన్ని" అన్నాను.

"డిస్టర్బ్ చెయ్యాలనిపించలేదు. ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ, అంత ఆనందాన్ని ఎందరనుభవించగలరు? అదృష్టవంతులు మీరు... నన్నే చూడండి... పార్కులు, సముద్రపు ఒడ్డున, రైలు ప్రయాణంలో ఎక్కడైనా సరే— నాకు చదువుకోవడానికి పుస్తకమే కావాలి... పోతే నేను కొంచెం ఎక్కువే మాటాడతాను" అన్నాడు.

"కాలక్షేపం అవుతుంది"

మంచి కాలక్షేపం కావాలనుకుంటారు ఎవరైనా... అన్నట్లు ఆ పుస్తకం ఇస్తారా ఇలా? మీరు ఏం అనుకోకపోతేనే..."

"తప్పకుండా..." అని నా హ్యాండ్

**తలెత్తి భాలత్ వైపు అతని కళ్ళలోకి చూసాను. అందమైన ముఖవర్చస్సు, కనుముక్కుతీరు, రంగు, రూపు, ఎత్తు, ఒకటేమిటి ఓ కవిగాని రచయితగాని వర్ణించే కథానాయకుడి లక్షణాలన్నీ అతనిలో వున్నాయి.**

బ్యాగ్‌లోనించి రీడర్స్ డైజెస్ట్ తీసిచ్చాను.

మాటల సందర్భంలో అతను సికిందరాబాద్‌దాకే వెళ్తానని చెప్పాడు. నేనేమో, నాంపల్లి.

అతను చాలాసేపే, రీడర్స్ డైజెస్ట్ చాలా శ్రద్ధతో చదివాడు. తర్వాత దాన్ని తన పక్కనే పెట్టుకుని, నన్ను—

"మీ నాన్నగారు ఏం చేస్తున్నారు? మీరేం చదువుతున్నారు? మీ పేరేమిటి?" అడిగాడు.

నాకు ఏమనిపించిందో! అతనికి అన్నీ అబద్ధాలే చెప్పాను. చివరకు నా పేరుకూడా 'పూర్ణా' అని, మా పూర్ణ పేరు చెప్పాను. పాపం! పిచ్చిమనిషి చెప్పినవి చెప్పినట్లు నమ్మినట్టున్నాడు.

నేనడిగితే— తనపేరు 'భాలిత్'అని యమ్.డి.ఎ.చేసి ఉద్యోగం చేస్తూ ఇప్పుడు సికిందరాబాద్‌లో ఉన్నట్టు చెప్పాడు. అతనికి ఓ తమ్ముడు, ఓ చెల్లి, ఓ అక్క, ఓఅన్న ఉన్నారట. తండ్రికి ఇంచుమించు అన్ని మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ వాయించటం వచ్చుట. తల్లి చక్కగా పాడుతుందట. తల్లి తండ్రులది ప్రేమ వివాహమట. ఇప్పటికీ అంత ప్రేమగానే ఉంటారట. ఇంట్లో పోట్లాటలు, ఏడ్పడాలు, బాధలు ఉండవట—

"అదృష్టవంతులు" అన్నాను. ఐనా అతను చెప్పినవి ఎంత వరకు నిజమో?

"మరి మీకుటుంబం—!?" అడిగాడు.

"నేను మా అన్నయ్య ఇద్దరమే. అన్నయ్య ఇంజనీరు— నాన్న డాక్టర్, అమ్మ నేమో..."

"మరి మీరు?"

అన్నిటి లాగే— నా గురించి అబద్ధమే చెప్పాను.

"మీరు ఎప్పుడైనా అబద్ధాలు ఆడతారా?"

"ఛస్తే ఆడను. అవంటే నాకసహ్యం" అన్నాను. భాలిత్ పడిపడి నవ్వాడు.

ఈలోగా, డైనింగ్ కార్ బైరా వచ్చి, భోజనం గురించి అడిగితే— భాలిత్తో—

"నా దగ్గరున్న టిఫిన్ మీకుకూడా సరిపోతుంది" అనగానే— బైరా వెళ్ళిపోయాడు.

నా వెంట పులిహోరా, పూరీలు, బంగాళదుంప వేపుడు, ఆవకాయ ఉన్నాయి. టిఫిన్ విప్పగానే— వీటి ఘుమఘుమలు— కంపార్ట్‌మెంట్‌నిండా వ్యాపించి పోయాయి.

భాలిత్‌నోరు బాగానే ఊరుతున్నట్టుంది. ఏదో మాటాడబోయి మాటాడలేదు "అన్నట్లు మనం ఇప్పుడే తిందామా?" అనికూడా అడిగాడు.

"నాకైతే ఇప్పుడే ఆకలిగా లేదు" అన్నాను నవ్వుతూ. భాలిత్ నా మాటలేం పట్టించుకోకుండా, ఆకులో పులిహోరా, స్పూన్‌వేసి నాకోటిచ్చి, తానూ తింటూ—

"పులిహోర అద్భుతంగా ఉంది. మీరు చేసారా?" అడిగాడు.

"నేనుకూడా ఇలాగే చేయగలను. కాని ఇది మా అమ్మ చేసింది" అన్నాను. ఇదికూడా అబద్ధమే. ప్రయాణంలో ఎప్పుడూ నా టిఫిన్ నేనే తయారు చేసుకుంటాను.

"మీ నాన్నగారు అదృష్టవంతులు. అమ్మగారి వంటలు— అద్భుతంగా ఉన్నాయి" అనుకుంటూ సుష్టుగా తిన్నాడు భాలిత్.

భోజనం అయ్యాక— స్థిమితంగా కూర్చుని



ఆ, ఈ మాటలప్పుడు—

"ఈ కట్నాలగురించి మీ అభిప్రాయం ఏమిటి పూర్ణగారూ?" అడిగాడు.

"మా ఇంట్లో ఇవ్వము, తీసుకోము. ఐనా ఈ చేతగాని తనాన్ని ఓ సబ్జెక్టుగా తీసుకుని దాని గురించి చర్చించటం అంటే అసహ్యం నాకు" ఆపుకున్నా ఆగని కోపం ధ్వనించింది నా కంఠంలో...

"అవును, నా అభిప్రాయంకూడా అదే... కాని..."

"అదదే... ఆ 'కానీ' దగ్గరే వ స్తుందంతానూ..."

"మీరు చాలా తొందర పడ్తున్నారు. అలాటి వాణ్ణికాను నేను. కానీ..."

"మీకు పెళ్ళికాని అక్కయ్యలుగాని, చెల్లెలుగాని ఉన్నారా? వాళ్ళకోసం మీరు..."

"వాళ్ళ పెళ్ళిళ్ళు కాని కట్నంలేకుండా జరిగిపోయాయి. కానీ..."

"ఐతే మీ పెళ్ళిదాకా వచ్చేసరికి, మీ వాళ్ళ అప్పలుగాని..."

"నేనుగూడా కట్నం లేకుండానే పెళ్ళి చేసుకున్నాను..."

ఆ మాట వినగానే ఏమనిపించిందో! అప్రయత్నంగానే తలెత్తి భాలత్‌వైపు, అతని కళ్ళలోకి చూశాను. అందమైన ముఖవర్చస్సు, కనుముక్కు తీరు, రంగు, రూపు, ఎత్తు ఒకటేమిటి ఓ మంచి కవిగాని, రచయితగాని వ ర్ణించే కధానాయకుడికుండే అందమంతా భాలిత్‌లో కనిపించి, ప్రాణం అంతా కొట్టుకలాడి కొంచెం సేపటిలోకి మనసు, నీరస పడి, విరక్తిపడి, దీర్ఘనిట్టూర్పోటి నాలోనించి బైటపడింది.

"అలా ఐపోయారేమిటి?" భాలిత్ మాటలకు—

"మీరు కట్నం తీసుకోలేదంటే నాకు నమ్మబుద్ధికావటం లేదు" అన్నాను ఏదోఓటి అనాలని.

పోన్లెండి. దురదృష్టం... అబద్ధాలు ఆడ్డం నాకూ ఇష్టంలేదు..." అన్నాడు.

తర్వాత చాలా సేపు భాలిత్ మాటాడలేదు. నేనూ ఎటువైపో చూస్తూ కూచున్నాను. ఇలా కూచోవటం ఇష్టంలేదు. ముఖ్యంగా ఈ సంభాషణ తర్వాత, కాని ఏం మాటాడాలోకూడా తోచలేదు.

ఎంతోసేపయాక— భాలిత్—

"రాత్రిపూట చదువుకోవడం బావుండదు, ఏదైనా మాటాడండి... అన్నట్లు మీరు నిదురపోకపోతేనే" అన్నాడు. నవ్వి ఏదో అనబోతున్నాను, ఈలోపలే భాలిత్—

"నా భార్యకు నాతోపాటు మా ఇంటికి రావటం ఇష్టంలేదు" అన్నాడు.

"ఎందుకూ!?" ఎక్కడలేని ఆసక్తి నా కంఠంలో ధ్వనించినట్లు అనిపించింది.

"తల్లి తండ్రులను ఆడవాళ్ళే ఎందుకు వ దుల్కోవాలి, మగవాళ్ళు ఎందుకు వ దుల్కోగూడదు?" అంటుంది.

మళ్ళీ భాలిత్—

"ఆమె అలా అనటం భార్యయై, అనుచితమూ కాదు, అన్యాయమూకాదు— కానీ..."

"అదే మళ్ళీ మీరు'కాని' అంటున్నారు. ఇంతకూ మీరు ఇప్పుడు ఎక్కడ ఉంటున్నారు?"

"నా ఉద్యోగం సికింద్రాబాద్‌లో. అక్కడే ఉంటున్నాను."

మాడింది






పంకాలు!

ఇద్దరు పల్లెటూరు ఆసామీలు కొత్తగా కట్టిన ఎ.సి.ధియేటర్‌కి సినిమా కొచ్చారు. ఆట ఇంకా ప్రారంభంకాలేదు.

"ధియేటర్ కట్టినోడు ఎంత మూర్ఖుడురా? ఇంతగొప్ప, ఎ.సి.హాలు కట్టించి లోన పంకాలు ఎట్టడం మరిసిపోయాడు..." అన్నాడు ఆసామీ, తోటివాడితో.

—సిరిసిల్లా రశీద్ శిక్షక్
(దోమకొండ)

"మరి మీ భార్య"

"ఆవిడ తల్లితండ్రుల దగ్గర. తనకు ఇక్కడికి రావాలనిపించినపుడు వస్తుంది. వెళ్ళాలని నాకనిపించినప్పుడు నేను వెళ్తాను"

"ఇబ్బంది కాదా?"

"ఎవరికి?"

"ఇద్దరికీనూ..."

"సర్దుకోవటం వచ్చాక ఏదీ ఇబ్బందిగా అనిపించదు. పోతే— ఈ ఒక్క విషయంలో తప్పితే— నా భార్యతో నేను సర్దుకోవాల్సిన అవ సరం ఎక్కడా వుండదు."

"ఇలా ఉండటం వల్ల, మీ వాళ్ళుగాని, వాళ్ళ వాళ్ళుగానీ, ఇంకెవరైనాగాని ఏమీ అనరా?"

"మా ఇద్దరికీ నచ్చాక ఎవరేం అనుకుంటే ఏం—?"

నేనేం మాటాడలేదు. భాలిత్‌ని చూస్తే క్రొత్తగా అనిపించసాగింది.

మళ్ళీ భాలితే అన్నాడు.

"మేము ఎంతో కాలం ఇలా ఉండం. నేను నా భార్య దగ్గరకో ఆమె నాదగ్గరకో వస్తుంది. ఇద్దరం కలిసే బ్రతుకుతాం. ఆ విశ్వాసం మా ఇద్దరికీ వుంది" అని.

"మిమ్మల్ని కలుసుకోవటం నాకు చాలా సంతోషంగా వుంది. ఈ రకంగా సర్దుకు పోయే వాళ్ళుగూడా ఉంటారని నాకు తెలీదు" అన్నాను. పట్టరాని తృప్తితో—

''మీ వయస్సెంత... కష్టంగా 20, 22 కావచ్చు. ఏం తెలుస్తుంది అప్పడే'' అన్నాను పెద్ద ఆరిందంలా...

రాత్రి పది అయ్యేప్పటికి నిదుర రాసాగింది. నాకు బెర్త్‌మీద బెడ్ పరచుకుని ఒంటినిండా సన్నని శాలువ కప్పుకుంటున్నప్పుడు—

''గుడ్‌నైట్ పూర్ణగారూ'' అన్నాడు భాలిత్, చేతిలోకి మౌతార్‌గన్ తీసుకుంటూ...

''అరె... మీకు మౌతార్‌గన్ వాయించటంగూడా వచ్చా?''

''ఈ ట్యూన్‌వింటే, మీరు చాలాసేపు హాయిగా నిదురపోగలరు. ముందు కళ్ళు మూసుకోండి'' అని నవ్వి, మౌతార్‌గన్ నోట్లో పెట్టుకున్నాడు... నిజంగానే ఆ ట్యూన్ చాలా బాగుంది. ట్రయిన్‌లో వినటం ఇంకా బాగుంది.

నేను కళ్ళు తెరచేసరికి భాలభానుని లేతకిరణాలు నా ఒంటిని ముద్దు పెట్టుకుంటున్నాయి. క్షణం ఆ కిరణాల వైపుచూచి, కళ్ళునులుముకుని అప్రయత్నంగానే భాలిత్‌కోసం చూశాను... కనిపించలేదు. బహుశ! సికింద్రాబాద్ స్టేషన్లో దిగిపోయి ఉంటాడు.

వచ్చేది నాంపల్లి. ట్రైన్ స్పీడు తగ్గుతోంది.

చీర జుత్తు సవరించుకుని బెడ్ చుట్టబోతున్నప్పుడు— బెడ్‌షీట్‌కు గుచ్చివున్న ఓ చిన్న ఉత్తరం కనిపించింది. అందులో—

అభయా!

ఎన్ని అబద్ధాలు ఆడారు నాతో!? పేరుతో సహా మరీ అన్ని అబద్ధాలా? అన్నట్లు నా భార్య పేరు మీరు మాట వరుసకైనా అడగలేదు. ఐనా చెప్తాను. కాని ఇప్పుడు కాదు. మళ్ళీ...!

—భాలిత్''

అనివుంది. నాపేరు ఇతనికెలా తెల్సిందీ! అన్న ఆలోచనలో పడబోతున్నప్పుడు— ''అక్కయ్యా!'' అన్న పూర్ణ కంఠం, ''అభం...'' అన్న పిన్ని బాబాయిల కంఠాలు వినిపించాయి.

ప్లాట్ ఫారం మీద రైలు ఆగటం, పూర్ణవచ్చి నన్ను కిందికి లాక్కుపోవటంగూడా ఐపోయింది.

ఇంటికి వచ్చి, కొంచెం స్థిమితపడ్డాక, పూర్ణతో భాలిత్ సంగతంతా చెప్పి— ''నాపేరు అతనికి ఎలా తెలిసి వుంటుందే!'' అన్నాను.

''ఛ..., అదీ ఓ అనుమానమేనా, నీ హ్యాండ్‌బ్యాగ్‌పైన నీపేరు అడ్రసుతోపాటు రాసింది లేదా? ఐనా నీకు ఉత్తరాలు, పత్రాలు రాయడులే... పెళ్ళి ఐపోయిందని అన్నావ్‌గా...''

''ఊ... ఔనట—''

''నీకు అట్లాటి అబ్బాయి దొరికితే బావుండేదా?''

''పోన్లేవే... లేనిపోని ఆశలెందుకూ? అది సరే... ఇంత ఆకస్మాత్తుగా నన్నెందుకు పిలిచారు?''

''ఈ పూర్ణకి పెళ్ళి చూపులు'' అంది నవ్వుతూ.

''ఎప్పుడు?'' దాన్ని ముద్దు పెట్టుకుంటూ అడిగాను.

''సాయంకాలం నాల్గుగంటలకు అంది.

సాయంకాలం నాల్గయింది.

పూర్ణ చక్కగాఅలంకరించుకుంది. నేనుకూడా బాగానే డ్రస్సయ్యాను.

కొంచెం సేపటిలోనే మోటార్‌బైక్ చప్పుడు... అతిధుల ఆగమనం. పూర్ణ అటు పరుగెత్తుకు వెళ్ళింది. నాకేమైందో మరి కళ్ళు బైర్లు కమ్ముతున్నట్టుగా అనిపించి పిన్ని దగ్గరకు వెళ్ళి చెప్తే—

''రాత్రి సరిగా నిదుర పట్టి ఉండదు. వెళ్ళి పడుకో... నేను ఇప్పుడే వస్తాను'' అంది.

''నువ్వు ఖంగారు పడకు'' అని పిన్నితో చెప్పి పూర్ణ గదిలో మంచంమీద పడుకున్నాను. దూరంనించి మాటలు, నవ్వులు, ప్లేట్ల చప్పుళ్ళు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పూర్ణ నవ్వుబాగా వినిపిస్తోంది. పెళ్ళి అనగానే పూర్ణ బాగానే మారినట్టు కనిపించింది. ఇంకాస్సేపటికి పూర్ణ నేనున్న చోటికి పరుగెత్తుకుని వచ్చి—

''అక్కయ్యా! ప్లీజ్ ఒక్కటే ఒక్కనిమిషం ఆయన్ని చూసి వెళ్ళవే— అంత దూరంనించి వచ్చి, కారణం ఏదైనా పడుకోకు— రా... కనీసం ఈ కిటికీలో నించైనా చూడు'' అని బలవంతంగా కిటికీదాకా లాక్కువెళ్ళి చూపించింది. అతను భాలిత్...!?

''బాగున్నాడా?''

''బాగున్నాడు. కంగ్రాచ్యులేషన్స్...''

''ఔను. చాలా బాగున్నాడు నాక్కూడా నచ్చాడు...'' అని పూర్ణ పరుగెత్తుకుని వెళ్ళిపోయింది.

వచ్చినవాళ్ళు వెళ్ళిపోయినట్టున్నారు.

పూర్ణ ఎన్నడూ లేనంత సంతోషంగా ఉంది. పిన్నీవాళ్ళు చాలా హడావుడిగా కనిపించారు. నాకు మాత్రం ఇదంతా ఏమిటీ? అని ఆశ్చర్యంగా ఉంది. ఐతే భాలిత్‌కూడా అబద్ధాలు అడాడన్నమాట. తనకు పెళ్ళయిందని... ఐనా నాకెందుకు....

రాత్రి భోజనం తర్వాత, నా మంచంమీద కూర్చుని పూర్ణ చాలాసేపు మాటాడి వెళ్ళిపోయింది. అది వెళ్ళిపోయాక ఓ ఉత్తరం కనిపించింది. పూర్ణదేమోనని చూస్తే, 'అభయకు' అని పైన రాసుంది— విప్పి చూస్తే అందులో—

''అభయా!

మీ నాన్నగారు, అమ్మగారు, పిన్ని బాబాయిగార్లు, పూర్ణగారు వీళ్ళంతా కలిసి ఎంత పెద్ద నాటకం ఆడారో చూడు. నాకు నీకూ రైలు టికెట్స్‌కొని, క్రొత్తరకపు పెళ్ళిచూపుల ఏర్పాటు చేశారు. ఐనా బాగుంది కదూ! అన్నట్టునా భార్య పేరు 'అభయ'. మిగతా వివరాలు పెళ్ళికన్నా ముందే చెప్తాను. నాకు నువ్వు బాగా నచ్చావు. నాకు తెలుసు. నేను నీకు బాగా నచ్చానని. ఆ పాట మళ్ళీ ఎప్పుడు వింటావూ?. నాకు బెంగ్లూర్‌కి ట్రాన్స్‌ఫర్ అయింది.

భాలిత్''

అని రాసివుంది.

*

వదులుగా

